14.6.57

సంపుటము 11, సంచిక 1[illegible]

Regd H 45 Estd. 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు, శుక్రవారం 14 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 1 నయా పైసలు

STATE CENTRAL LIBRARY HYDERABAD

100609

15874 మందికి ఉద్యోగాలు

ఏప్రిల్ నెలలో ఉద్యోగపరిస్థితి

న్యూఢిల్లీ, జూన్ 13

దేశంలో ఉద్యోగ పరిస్థితి 1957ఏప్రిల్ నెలలో చాలా వరకు చక్కబడింది 5,827 మంది యజమానులు తమవద్ద 27,469 ఖాళీలున్నాయని ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజీ కార్యాలయాలకు తెలియ జేశారు ఈ కార్యాలయాలలో తమ పేర్లను నమోదు చేసుకున్న 15 814 మంది అభ్యర్థులకు ఏప్రిల్ నెలలో ఉద్యోగాలు లభించాయి మార్చి నెలలో ఉద్యోగాలు పొందినవారి సంఖ్య కంటె ఈసంఖ్య 2,743 ఎక్కువ పిఠలో 5,827 మందికి కేంద్ర ప్రభుత్వంలోను 5,503 మందికిరాష్ట్ర ప్రభుత్వాలలోను, మిగిలిన వారికి ప్రభుత్వ ధన సహాయం పొందుతున్న సంస్థలలోను, ప్రైవేటురంగంలోను ఉద్యోగాలు లభించాయి

కమ్యూనిస్టు కమ్యూనిస్టేతర రాజ్యాల సమాఖ్య

ఐరోపా శాంతికై బుల్గానిన్ సూచన

వార్సా, జూన్ 13

ఏ సిద్ధాంత వ్యవస్థకు చెందిన దేశాలైనప్పటికీ ఏ ఐరోపా అన్ని దేశాలతో కలిసిన ఒక సాధారణ ఐరోపా రక్షణ విధానాన్ని ఏర్పాటుచేస్తే ఐరోపా శాంతిభద్రతల కొరకు ప్రయోజనకారిగా ఉంటుందన్న అభిప్రాయం సోవియట్ ప్రభుత్వానికి ఉన్నదని నేడిచ్చిన విలేఖరుల గోష్ఠిలో రష్యాప్రధాని మార్షల్ బుల్గానిన్ వెల్లడించారు అటువంటి సాధారణ ఐరోపా రక్షణవ్యవస్థ ఏర్పడే వరకు రాజ్యాలు, వారి ఒడంబడిక రాజ్యాలమధ్య శాంతియుత సహజీవనం పద్ధతులపై సమస్యల పరిష్కారానికి కట్టుబడుతూ అంగీకారం ఏర్పడకపోయినా కూడా మంచిదని బుల్గానిన్ సూచించారు

తమ జీతాల్లో పదిశాతం కోతకు కేంద్ర మంత్రుల నిర్ణయం

రాష్ట్రాల్లో మంత్రులూ తగ్గించుకోగలరట

ప్రభుత్వఖర్చుల్లో పొదుపరితనంకోసం తీసుకున్న యీచర్యతో 2 లక్షలు మిగులు

న్యూఢిల్లీ, జూన్ 13

దేశంలోని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వపు ఖర్చులో పొదుపరితనం ఉద్దేశించి కేంద్ర మంత్రులు, ఉపమంత్రులు నేడు తమ జీతాలు అలవెన్సులనుండి 10 శాతంమేరకు తగ్గించుకోడానికి తమ నిర్ణయాన్ని ప్రకటించారు ఈతగ్గింపువల్ల ఏడాదికి రు 109500 మిగులుతుంది

భారత ప్రధాని శ్రీ నెహ్రూ తన మంత్రిమండలి సభ్యులకు ప్రభుత్వ ఖర్చులందు సాధ్యమైనంత పొదుపరితనం చూపడంలో మార్గదర్శకంగా ఉండవలసిందని కావించినవిజ్ఞప్తిననుసరించి కేంద్ర మంత్రులు నేడు జీతాల కోతను ప్రకటించుకున్నారు ప్రధాని నెహ్రూ తన మంత్రిమండలి సభ్యులకు చేసిన విజ్ఞప్తినే అన్ని రాష్ట్రాలముఖ్యమంత్రుల సుద్దేశించి కూడా చేశారు

కేంద్ర మంత్రుల మార్గాన్ని రాష్ట్రాలలోని మంత్రులుకూడా అనుసరించగలరనే తెలుస్తున్నది

ఇంతేకాక కేంద్రప్రభుత్వోద్యోగుల జీతాలనుండి స్వచ్ఛందంగా 10 శాతం ధనం పొదుపు ఉద్యమంక్రింద మిగులుకోవాలన్న ఒక పథకం కూడా ఉన్నతస్థాయిలో అలోచింపబడుతున్నట్లు తెలియవచ్చింది

ప్రస్తుతం కేంద్ర మంత్రి మండలిలో ప్రధానితో సహా 13 గురు కాబినెట్ మంత్రులు, 14 గురు స్టేట్ మంత్రులు మరో 14 గురు డిప్యూటీ మంత్రులూ ఉన్నారు కాబినెట్ మంత్రికి రు 500 అలవెన్సుతోపాటు నెలకు రు 2750లు వస్తాయి ప్రధానికి అలవెన్సు లేదు ప్రభుత్వాతిథులుగా ప్రధాని స్వీకరించే వారిఖర్చు ప్రభుత్వంభరిస్తూంది కేంద్ర మంత్రులకు ఉచిత వసతి, విద్యుచ్ఛక్తి నీటి సప్లయి సౌకర్యాలు ఉన్నాయి ఇక స్టేట్ మంత్రులకు నెలకు రు. 2250 లు వస్తాయి అలవెన్సులేదు ఉచితవసతి యివ్వబడగలదు డిప్యూటీ మంత్రులకు రు 1750 జీతం ఉచిత వసతి లేదు

మొట్టమొదటి తాత్కాలిక కేంద్ర మంత్రి మండలి ఏర్పడినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వంలో మంత్రికి వచ్చే జీతం పద్దెనిది రు 5 వేలు జీతం ఉండేది ప్రథమ ఎన్నికల అనంతరం 1952లో రెండో మంత్రివర్గం ఏర్పడినప్పుడు యీ జీతం రు 2250 కు తగ్గించబడింది

మంత్రుల జీతాల విషయంఇటీవల ఎ ఐ సి సి లో తీవ్రంగా చర్చకు వచ్చిన విషయం పాఠకులెరిగినదే

రాష్ట్రపతి వేతనానికి కూడా యీ 10 శాతం కోత వర్తిస్తుంది

దేవగిరికర్ జీతంలో కోత

కేంద్ర మంత్రుల జీతాల తగ్గింపు నిర్ణయం వినగానే ఎం, పి సి సి అధ్యక్షుడు శ్రీ టి దేవగిరికర్ తనకు పార్లమెంటు సభ్యత్వంవల్ల లభించే మొత్తంలో జూన్ 1 నుండి 12 న్నర శాతం కోతను ప్రకటించారు ఎం పిలు ఎం ఎల్ ఏలు కూడా యీ పొదుపు కృషికితోడ్పడాలని ఆయనఆశించారు.

ప్రధాని నెహ్రూ నివాసానికై ఒకచిన్న భవనం నిర్మాణం

ఇప్పటి భవనాన్ని ప్రభుత్వ అతిథి గృహంగా మారుస్తారట

న్యూఢిల్లీ, జూన్ 13

ప్రస్తుతం ప్రధాని నెహ్రూ నివసిస్తున్న భవనపు దక్షిణపు కొనలో కొత్తగా నిర్మించే ఒక చిన్న భవనంలోకి ప్రధాని త్వరలోమారుతారు ఇప్పుడున్న భవనం ప్రభుత్వఅతిథిగృహంగా మార్చబడుతుంది ప్రస్తుతం అతిథి గృహంగావినియోగమౌతున్న 'హైదరాబాద్ భవనం' మరోఅవసరానికి కేటాయింపబడగలదు

ప్రధాని నెహ్రూతనఉద్యోగులందరితో కలిసి పగలే కాక అవసరమైతే రాత్రిళ్లుకూడా పనిచేయడానికి అనువైన సౌకర్యాలుగల మరో చిన్న భవనం దొరకనందున ప్రత్యేకంగా అలాంటి భవనం నిర్మిస్తున్నారు ఈ కొత్త భవనానికి యిప్పటి భవనానికీ ఏవిధంగానూ సంబంధం ఉండదు దీనికి వేరే ఆవరణ వేరే సింహద్వారం మున్నగునవి ఉంటాయి (యు. పి ఐ)

మెదక్ జిల్లా ముఖ్యస్థాన సమస్యపై దీక్షా విరమణ

సంగారెడ్డినుండి జిల్లా కార్యాలయాల మెదక్‌కు మార్చాలని పట్టణకమిటీ అభ్యర్థన

మెదక్, జూన్ 13

మెదక్, సిద్దిపేట, గజ్వేలు, నర్సాపూర్, అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ తాలూకా ప్రజల సౌకర్యార్థమై సంగారెడ్డినుండి మెదక్‌కు జిల్లా ప్రధాన కార్యాలయాల మార్చాలని గవర్నర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ మెదక్ పట్టణ మునిసిపాలిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించినది

మెదక్ పట్టణ మునిసిపల్ కమిటీ ఈ నెల 8వ తేదీన సమావేశమైనప్పుడు ఈ జిల్లాలోని అధిక సంఖ్యాక తాలూకాల ప్రజల సౌకర్యార్థం జిల్లా కార్యాలయాల మెదక్‌కు మార్చాలని కోరుతూ వి చంద్రయ్య ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు, దీనిని కేవల్ కిషన్ బలపరచారు

శ్రీరామ్‌దాస్ దీక్షా విరమణ

సంగారెడ్డినుండి జిల్లా ప్రధాన కార్యాలయాల మెదకుకు మార్చాలని ఈనెల 6వ తేదీనుండి నిరాహార దీక్షను ప్రారంభించిన డాక్టర్ రామ్‌దాస్ మెదకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తదితర ప్రముఖులు శాము ఈ సమస్యపట్ల శ్రద్ధ తీసుకొని మెదకు పట్టణానికి జిల్లా కార్యాలయాలు మార్చబడేలా కృషి చేయగలమని హామీ ఇచ్చిన తర్వాత విరమించారు

నిన్న ఉదయం 9 గంటలకు రామ్‌దాస్ నిమ్మరసం తీసుకొన్నారు పట్టణ ప్రజలు ఈ సందర్భంలో పెద్ద ఊరేగింపు తీశారు తర్వాత జరిగిన బహిరంగ సభలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తదితరులు ప్రసంగించారు వారు సమీప భవిష్యత్తులో జిల్లా ప్రధాన కార్యాలయాలు సంగారెడ్డినుండి మెదకుకు మార్చబడేలా కృషి చేయగలమని హామీ ఇచ్చారు

పుష్కరాలకు వెళ్లవద్దు

శీతజ్వర వ్యాప్తి దృష్ట్యా యాత్రికులకు ప్రభుత్వం సలహా

హైదరాబాదు, జూన్ 13

మద్రాసు, బొంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరాలలోనూ ఇంకా దేశంలో అనేక ప్రాంతాలలోను శీతజ్వరం అంటువ్యాధి రూపంలో వ్యాపించి ఉన్నది, ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాలలో కూడా యీ వ్యాధి సోకుతున్నట్లు వార్తలు వస్తున్నవి

1959 వ సంవత్సరపు పబ్లిక్ హెల్తు చట్టంలోని 1వ భాగం 7వఅధ్యాయం క్రింద ఇన్ఫ్లూయంజా వ్యాధిని అంటువ్యాధిగానూ చట్టంలోని 2వ భాగం 7వ అధ్యాయం క్రింద ప్రకటింపబడిన వ్యాధిగానూ రాష్ట్రమంతటికీ వర్తించునట్లుగా ప్రభుత్వం ప్రకటించింది

శీతజ్వరం తీవ్రమయిన అంటువ్యాధి రోగగ్రస్తులనుండి ఆరోగ్యవంతులకు యీ జ్వరం గాలిద్వారా వ్యాపిస్తుంది విజయవాడలోనూ, కృష్ణాగుంటూరు జిల్లాలలో ఇతర ప్రాంతాలలోనూ యీ నెల జరుగబోతున్న కృష్ణా పుష్కర ఉత్సవాల సందర్భంలో చాలాఎక్కువ సంఖ్యలో యాత్రికులు రావడం జరుగుతుంది ఈ పరిస్థితులలో వేలాది ప్రజలు ఒకచోట చేరుటవల్ల ప్రజారోగ్యశాఖ, వైద్యవాఖాధికార్లు వీలైనంత ఎక్కువగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినప్పటికి శీతజ్వరం హెచ్చుతున్న వ్యాపించే అవకాశం ఉన్నది ఒకసారి వ్యాపించిందంటే దానిని మరింత ఉధృతం కాకుండా చేయడం దాదాపు అసాధ్యం,ఎందుకంటే కలరా,మశూచి ప్లేగు మొదలయిన వ్యాధులలోలాగా యీ వ్యాధిని అరికట్టడానికి కావలసిన టీకాలమందు లభ్యంగా లేదు ఈ వ్యాధి వ్యాపించిన యెడల విజయవాడలోనూ పరిసరప్రాంతాలలోనూ

మిగులుధాన్యంలెక్క వల్లసంతృప్తి కూడదు

ఏమాత్రం వినిమయం పెరిగినా పరిస్థితి అస్తవ్యస్తమౌతుందని మంత్రి శ్రీ వి. బి. రాజు

హైదరాబాద్, జూన్ 13 వ్యక్తికి 145 పౌన్సుల ఆహారధాన్యాల వినిమయము లెక్కనమాస్తే ఆంధ్ర ప్రదేశులో 428 లక్షల టన్నుల ధాన్యం మిగులున్నట్లు తేలుతుందేమోగాని ఏమాత్రం వినిమయం పెరిగినా పరిస్థితి అస్తవ్యస్తమౌతుందనీ కాబట్టి దేశవ్యాప్తంగా ఉండరాదనీ సాధ్యమైనంత అధికోత్పత్తికి పూనుకోవలసిందేనని వి బి రాజు విలేఖరుల గోష్ఠిలో అన్నారు ఆహార ధాన్యాల పన్నెత్తు లెక్కలు తేలడంలేదనీ ప్రయివేటు వ్యాపారస్తులద్వారా హైదరాబాదు నుండి బయటికివెళ్తున్న ధాన్యమెంతో తెలియదని ఆయన పేర్కొన్నారు

సాధారణంగా వ్యవసాయ శాఖవారు రైతుల మేలుకోసం బియ్యం ధర పడిపోకుండా చూడాలంటారు, ఇక ఆహారశాఖవారు కొనుగోలుదారుల సౌకర్యంకోసం ధరలు పెరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటారు ఒక విధంగా యీరెండు దృక్పథాలూ పరస్పర విరుద్ధాలు కాని ఆంధ్ర ప్రదేశ్‌లో తీవ్రదృష్టవశాత్తు రెండు శాఖలూఒకే శాఖగారూపొంది ఉన్నందున ఉత్పత్తిదారుడూ కొనుగోలుదారునూ యిద్దర్నీ దృష్టిలోఉంచుకొని విధానం నిర్ణయించే వీలుంది అని శ్రీ రాజు పేర్కొన్నారు డెల్టా ప్రాంతంలో ధాన్యం దాచివేయబడిందనీ, స్టాకులు కొనేందుకు 32 కోట్లు అడ్వాన్సులుగా యివ్వడానికున్న అవకాశాలను ఆయన ఖండించారు

ఆంధ్ర ప్రదేశ్‌లో లెక్కల ప్రకారం తేలుతున్న 429 లక్షల టన్నుల బియ్యం మిగులును చూసుకొని మురిసిపోకుండా తగినంత అధికోత్పత్తికోసం ఎన్ ఇ ఎస్, కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాల్లో టార్గెట్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు

ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంతకుముందు పరిశ్రమ ప్రాధాన్యంవల్ల ఎక్కువ వృష్టిఉండేది కాని దురదృష్టవశాత్తు ఆ రంగంలో పనిపేమీ జరుగలేదు, నిర్లక్ష్య పరుసబడింది పరిశ్రమలంటే ఉత్సాహమేలేదు భూమి-భూమి-ఇదే దృష్టి కాని ప్రథమ చర్యగా రాష్ట్రములో 6 పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు ప్రభుత్వము పూనుకోనుండడం ముదావహం కాని దీనికైనా విదేశీ మారకం అవసరం అని శ్రీ వి బి రాజు అన్నారు

మొత్తంమీద 52 లక్షల టన్నుల అదనపు ధాన్యోత్పత్తి సాధ్యంకాగలదంటూ ఆయన ఇరిగేషన్ ప్రాంతాలనుండి 50 శాతం ఇతర ప్రాంతాలనుండి 82 శాతం అధికోత్పత్తి [illegible] కాలు వెయ్యబడ్డాయన్నారు

భారత ప్రభుత్వం ఇప్పుడు ఉత్పత్తికి ప్రాధాన్యం యివ్వదలుస్తున్నది గనుక రాష్ట్రంలో 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ద్విగుణీకృతం కాగలదని ఆయన ప్రస్తావించారు,

ప్లానింగ్ బోర్డుల లీనీకరణ

ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు వేర్వేరుగాఉంటున్న ప్లానింగ్ బోర్డులను ప్రభుత్వం త్వరలో లీనీకరించ దలుస్తున్నదని కూడా శ్రీ వి బి రాజు నేడు తెలిపారు కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి ప్రభుత్వానికి సాయపడేందుకు ఆయాప్రాంతాల ఎం ఎల్ ఏలు ఎం పి లనూ సంప్రదించేందుకు [illegible] ప్రజల సహకారం [illegible] అధికారులను ఉంచాలని ప్రభుత్వం తలపెట్టినట్లాయన తెలిపారు

ధరలుతగ్గుముఖం పట్టుకున్నాయి

శ్రీ వి బి రాజు నేడు విలేఖరుల గోష్ఠిలో గత మాసంకన్న జూన్ నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ధరలు తగ్గుముఖం పట్టుతున్నాయని అన్నారు ఆ పలు 1955 నవంబరునుండి గడచిన మే నెల వరకు ధరల్లో 30 శాతం పెరుగుదల ఉందన్నారు ధరలపెరుగుదల నాయన ఇలా వివరించారు కాకినాడలో రెండో రకం బియ్యం మణుగు రు 19-8-0 నుండి 22-12-0 లకు, ఏలూరులో రు 18 నుండి రు 22 కు, విజయవాడలో రు 19-2-0 నుండి రు 20-14-0 రు, నిజామాబాద్‌లో రు 18-14-0నుండి రు 21లకుపెరిగింది

ధరలు కొనుగోలుదారు స్థాయికి రాలేదని శ్రీ వై

న్యూఢిల్లీ, జూన్ 13 కేంద్రహోం మంత్రి శ్రీ ఎ పి జైన్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ మొత్తం దేశంలో ఆహారధాన్యాల ధరలు టోకు వ్యాపారస్థాయిలో తగ్గుముఖం పట్టాయనీ యింకా యీతగ్గుదల కొనుగోలుదారు స్థాయికి చేరుకోలేదనీ అన్నారు అత్యావసర వస్తువుల చట్టం అమలువల్ల, గోధుమమండీల ఏర్పాటువల్ల ధరలుతగ్గుతున్నాయంటూ బియ్యం మండీలాఏర్పాటు సంగతి ఇంకాఆలోచనలోఉందన్నారు

కాలువనీటితగాదా పరిష్కారానికి రాజకీయాలు

"అడ్డంకులవుతున్నట్లు ఉభయదేశాలకు ఇల్లిఫ్ నచ్చచెప్పాలట

లండన్, జూన్ 13

కాలువ నీటి వివాద పరిష్కారం సాంకేతికమైన అంశాలమీదనే కాక రాజకీయాలమీద కూడా ఆధారపడి ఉంటుందని ఇండియా పాకిస్థాన్ దేశాలకు ప్రస్తుతంఈవిషయమైఉభయ దేశాల నాయకులతో సంప్రదిస్తున్న ప్రపంచ బ్యాంకు సీనియర్ ఉపాధ్యక్షుడు డబ్ల్యు ఎ బి ఇల్లిఫ్ నచ్చచెప్పడానికి ప్రయత్నించాలని బ్రిటిష్ వార్తాపైమ్సు వ్రాసినది

ఈవివాద పరిష్కారినికై ఇల్లిఫ్ చేస్తున్న కృషిని ప్రస్తావిస్తూ ఈపత్రిక వ్రాసిన సంపాదకీయంలో ఇండియా పాకిస్థాన్లు ఒక దేశంపై మరొకటి కలిగిఉన్న అనుమానాల నుభయసంతృప్తిలనుదూరంచేయడం ఇల్లిఫ్ సాధ్యం కాకపోయినా ఆతను కాలువనీటి వివాద పరిష్కారానికి సాంకేతిక విషయాలు [illegible] రాజకీయఅంశాలు [illegible] విషయాన్నిఒప్పచెప్పగలిగినంతవరకు ఆతని ప్రయత్నం ఎక్కువ ఫలితమివ్వగలదని ఆశించవచ్చు ఆతని ఈవిషయమై ఎక్కువ వాదవివాదాలకుతావులేదు సూయజ్ కాలువలో అడుగులోనికి తెచ్చి వినియోగించుకొనుటకై భారతదేశంకడుతున్న ఆనకట్ట 1959 వరకూ పూర్తికాగలదని ఈ సమస్యా పరిష్కారానికై ప్రపంచ బ్యాంకు ప్రతిపాదించిన ప్రతిపాదనల అమలుచేయుటకు వేరేకారణాలు వెదకవలసిన అవసరంలేదని, పాకిస్థాన్ తన కాలువల [illegible] కలుపుట పూర్తిచేసినప్రజలకు అవసరమైనంత నీరు లభింపదని చూసినప్పుడల భారతదేశం అప్పుడు దానికి అవసరమైనంత నీరును సరఫరా చేయగలదా? అని ఈ పత్రిక ప్రశ్నిస్తున్నది ఈ ఆరు నదుల నీరు వ్యవసాయానికై సరిపోదని ఎవరూ సూచింపలేదు ఏదేశము దానికదే తమఖాముల సేద్యానికి స్కీముల సిద్ధం చేసుకొంటున్నది

ప్రధాని నెహ్రూ పశ్చిమాసియా- ఐరోపా పర్యటన

నేడే ప్రయాణం

కొత్తఢిల్లీ, జూన్ 13

ఆలిండియా రేడియో న్యూస్ సర్వీస్ డివిజన్ భారత ప్రధాని పశ్చిమాసియా మరియు ఐరోపా దేశాల పర్యటనను గూర్చిన సమాచార వివరాలు సరిగా అందుటకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది

ప్రధాని నెహ్రూ [illegible] దేవు ఢిల్లీనుండి బయలు దేరుతున్నారు డెమాస్కస్ కోపెన్‌హేగన్ [illegible] స్టాకుహోమ్ [illegible] లండన్‌కు జూన్ 26వ తేదీన తామరవెళ్లు ప్రధాని సమావేశంలో పాల్గొనడానికి వెడుతోగలరు

ప్రధాని వెంట ఆలిండియా రేడియో ప్రత్యేక ప్రతినిధి స్కాండినేవియా రాజధానులకు వెళ్ళగలడు ఈ దేశాల నెహ్రూ పర్యటనపై రేడియో న్యూస్ రీల్స్ బ్రాడ్‌కాస్టు చేయబడగలవు

ఇట్టి న్యూస్ రీల్స్ లండన్‌లో భారత ప్రధాని కార్యక్రమాలగూర్చి డెమాస్కస్ హైరోఖార్తూమ్ పర్యటనల గూర్చి బ్రాడ్‌కాస్టు చేయబడుతాయి

ఆంధ్ర ఇంజనీరింగ్ అసోసియేషన్ (పి డబ్ల్యు డి)

హైదరాబాద్, జూన్ 13

ఆంధ్ర ఇంజనీరింగ్ అసోసియేషన్ పి డబ్ల్యు డి సర్వసభ్య సమావేశం 9-6-57న జరిగి1957-58సంవత్సరానికి గాను ఈదిగువ కార్యవర్గం ఎన్నుకోబడినది -

అధ్యక్షులు డి సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వరరావు కార్యదర్శి ఇ ఎస్ కృష్ణమూర్తి సహాయ కార్యదర్శి ఎ లక్ష్మణరావు సభ్యులు టి నమ్మాళ్వార్, ఎ గురునాథం, వి వెంకటరత్నం, కె సత్యనారాయణ, ఎస్ రామశాస్త్రి

హైదరాబాదు 1, 2 లేబరు ఆఫీసర్ల కార్యాలయాలు

హైదరాబాదు 1, 2 లేబరు ఆఫీసర్ల కార్యాలయాలు నాంపల్లి నుండి హైదర్‌గూడాలోని ఆంధ్ర ప్రదేశ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలోనికి మార్చబడినవి,

భర్తనుచంపి విటులతో సయ్యాటలాడిన మదవతికి జన్మఖైదు

డామోంట్ (ఫ్రాన్స్), జూన్ 13

'ఉన్న భర్తతో విసిగిపోయి' నిద్రిస్తుండగా ఆతనితలనుకత్తితో నరికివేసిన 24 సంవత్సరాల గృహిణి - ఫ్రాన్సిస్ పీరినీ మార్టిన్-కు నేడు యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించబడింది

భర్తను చంపి మిసెస్ మార్టిన్ శవాన్ని బొగ్గులగుట్టలో దాచింది ఆతరువాత ఆమె [illegible] విరమణ [illegible] ది [illegible] 14 సంవత్సరాలు [illegible] ఉన్నాడు, ఆమె వివస్త్రయై వారితో నృత్యాలు చేసింది

1955 నవంబరు 10 న యీ నేరం జరిగింది మిసెస్ మార్టిన్‌కు ముగ్గురు పిల్లలు భర్తను హత్య చేసినప్పుడు భర్త పక్కలోనే మూడో పిల్లాడు పడుకొని ఉన్నాడు నేరం జరిగిన కొంతసేపటికే ఆమె, మైనర్లను వ్యభిచారానికి పురికొల్పుతున్న నేరానికి అరెస్టయింది ఆమె నేరాన్ని అంగీకరించింది సివిల్లులనిభర్తకు పుట్టినవారేనా అని జడ్జి ప్రశ్నించగా మిసెస్ మార్టిన్ నసుగుతూ 'అనుకుంటాను' అంది

కోర్టు హాలు బయటజేరిన అనేక మంది ప్రజలు తీర్పునువిని మరణశిక్ష విధించాలి" అని నినాదాలు కూడాచేశారు

విదేశ వ్యాపారం

సాగిస్తున్న భారతీయ నౌకలు

న్యూఢిల్లీ, జూన్ 13

1957 మార్చి 31వ తేదినాటికి మొత్తం 290 278 టన్నుల టన్నేజిగల 43 భారతీయ నౌకలు విదేశాలతో ఎగుమతి దిగుమతి వ్యాపారాలను సాగిస్తున్నాయి నిరుడు అదే తేదీన యీ వ్యాపారాన్ని సాగిస్తున్న భారతీయ నౌకల సంఖ్య 33

సరుకులను రవాణా చేయడం ద్వారాను ప్రయాణీకులను తీసుకు వెళ్ళడం ద్వారానూ, భారతీయ నౌకలు 1954-55వ సంవత్సరకాలంలో 10,49 లక్షల రూపాయలు ఆర్జించగా 1955-56వ సంవత్సరంలో ఆ మొత్తం 19 కోట్ల 41 లక్షల రూపాయలు పెరిగింది

కోర్టు లెక్కకుండా వ్యవహరించండి

పర్కింగ్ జర్నలిస్టులకు యజమానులకు కేంద్రప్లానింగ్ మంత్రి నందా విజ్ఞప్తి

కాని 'ఎక్స్‌ప్రెస్ పేపర్స్' తరఫున మొదటి కేసు

న్యూఢిల్లీ, జూన్ 13

పరస్పర ప్రయోజనాలకు భంగం రాకుండా, ప్రతి విషయానికి కోర్టుల కెక్కే తత్వం ప్రబలకుండా, వార్తాపత్రికల సక్రమ నిర్వహణకు అనుకూలమయిన వాతావరణాన్ని సృష్టిస్తూ వార్తాపత్రికల యజమానులూ' వర్కింగ్ జర్నలిస్టులు తమ మధ్య ఏర్పడే సమస్యలను సమరసపూర్వకమయిన సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవలసిందిగా ఈవేళ కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా విజ్ఞప్తి చేశారు

ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్ పేపర్సు సొసైటీ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో నేడు శ్రీ నందా ప్రసంగిస్తూ ఉభయవర్గాల కష్టనష్టాలను బరువు భారాలనూ పరస్పరం గుర్తించ గలిగి సమస్యలను పరిష్కరించుకొనే తత్వం చూపినప్పుడే వేజ్‌బోర్డు సిఫార్సుల అమలు సులభసాధ్య మౌతుందన్నారు వేజ్ బోర్డు సిఫార్సులను అమలు జరుపడంలో గొప్ప మార్పులను కోరుతూ కూర్చుంటే కొంతకష్టం ఉంది యజమానులు కూడా కొన్ని కష్టనష్టాలను తెలిపారు సమస్యలేర్పడినప్పుడు కోర్టు లెక్కకుండా పరిష్కరించుకోవాలి అని ఆయనన్నారు దాపరికం లేకుండా చర్చించుకోవాలన్నారు,

శ్రీ నందా సూచనను ఐ ఇ ఎన్ ఎస్ ఐ ఎఫ్ డబ్ల్యు జె సంస్థలు అంగీకరించాయి తదనుగుణంగా వేజ్ బోర్డు సిఫార్సుల అమలును గురించి ఉభయ వర్గాలవట్ల ఏకీభావం ఏర్పడినా కుదురుతుందేమో ఒకనెలలోగా ప్రభుత్వానికి తెలిపేందుకు ఇరు సంస్థల నుండి ఐదుగురి ప్రతినిధులతో ఒక కమిటీ ఏర్పాటవుతుంది ప్రతినిధుల నేర్లు వారంరోజుల్లో ప్రభుత్వానికి అందచేస్తారు వర్కింగ్ జర్నలిస్టులు కూడా సమస్యలను క్లిష్టంచేసే చర్యలేమీ గైకొనరాదని విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను ఐ, ఎఫ్ డబ్ల్యు జె సంస్థ కావించ గలదు

సిఫార్సులపై మొదటికేసు

వర్కింగు జర్నలిస్టుల చట్టం 1955 తత్రాపి వేజ్‌బోర్డు సిఫారసుల చెల్లుబడిని ఛాలెంజ్ చేస్తూ యీవేళ రాజ్యాంగపు 32వ సూత్రాన్ని ఆధారపరచుకొని ఎక్సు ప్రెస్ న్యూస్ పేపర్సు లిమిటెడ్‌వారు శ్రీ రామనాథ గోయెంకా సుప్రీం కోర్టులో దరఖాస్తు పెట్టారు సిఫార్సుల అమలుపై ఆర్డరును వీరిదరఖాస్తులో కోరారు విచారణ వచ్చే వారం ప్రారంభమౌతుంది ఈ కేసులో రెస్పాండెంట్లు భారత ప్రభుత్వం, వేజ్‌బోర్డు, మద్రాసు జర్నలిస్టుల యూనియన్ జర్నలిస్టుల ఫెడరేషన్

నగరంలో దొంగసారా ఉత్పత్తి కేంద్రాలు

ఎక్సైజు పోలీసులదాడి, కొమ్మండుగురి అరెస్టు

హైదరాబాద్, జూన్ 13

హైదరాబాద్ జిల్లా ఎక్సైజు పోలీసు సూపరింటెండెంట్ అప్పల స్వామి నాయకత్వంలో నిన్న మధ్యాహ్నం ఎగువ ధూల్‌పేట వాయవ్య భాగంలోగల రస్‌దార్ ఖాన్‌పేట, మంగల్ హాట్, డోంగర్ సింగ్ టోల్లా మున్నగు ప్రదేశాలగాలించినది. పది గ్యాలన్ల దొంగ సారాయిని, సారా భట్టీల పెట్టే పడు యంత్రాలను పాత్రసామగ్రిని 12 మణుగుల బెల్లమును పట్టుకున్నారు గుడంబా తయారు చేయబడుచున్న రెండువేల అయిదువందల గ్యాలన్ల బెల్లపు మిశ్రమం ధ్వంసంచేయబడినది

నగర పోలీసు అసిస్టెంట్ కమిషనర్ ఆర్ వి సుబ్బారావు ఎక్సైజు పోలీసుకు ఈగాలింపులో సాయుధ పోలీసు దళంలో తోడ్పడినారు

ముగ్గురు స్త్రీలు ఆరుగురు పురుషులు ఈ సందర్భంలో పోలీసు కస్టడీలోనికి తీసుకొన బడినారు, స్త్రీలు తర్వాత బెయిలుపై విడుదల చేయబడినారు ఇక్కడ తయారుచేయబడే దొంగ సారాయి రెండు నగరాలకు మాత్రమేకాక తెలంగాణపు ఇతర ప్రాంతాలకు గూడా సరఫరా చేయబడుచున్నదట,

బాలికను అపహరించిన వ్యక్తి

పోలీసుల గాలింపు

హైదరాబాద్, జూన్ 13

అబ్దుల్ సత్తార్ అను అరవు చిన్న ఈడుగల బాలికను అపహరించుకొని వెళ్లినకేసులఫజల్ గంజ్ పోలీసులదర్యాప్తుకువచ్చినది అబ్దుల్ సత్తార్ అను అతను పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ గానటిస్తూ ఈబాలికగల కుటుంబంతో సన్నిహిత్వాన్ని ఏర్పరచుకొన్నారు నెమ్మదిగా ఈబాలికను అపహరించుకొ వెళ్ళాడు ఈతను మరికొందరిని గూడా ఇటులనే మోసగించి కొన్ని విలువగల వస్తువుల అపహరించాడని చెప్పబడుచున్నది అపహరింపబడిన బాలికను అబ్దుల్ సత్తార్‌ను పట్టుకొనుటకై పోలీసులు గాలిస్తున్నారు

అంచనాల సంఘ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, జూన్ 13

అంచనాల సంఘానికి జూన్ 1, 1957 నుంచి ఏప్రిల్ 30, 1958 వరకు అధ్యక్షుడుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ బల్వంతేగోపాల్ మెహతా నియమింపబడ్డారు,

లైబ్రరీ సైన్సులోసర్టిఫికెటుకోర్సు

హైదరాబాద్, జూన్ 13

లైబ్రరీ సైన్సులో శిక్షణ కోర్సు తరగతుల హైదరాబాద్ లైబ్రరీ అసోసియేషన్‌వారు నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం ఈ తరగతులు వివేకవర్ధిని కళాశాలలో జరుపబడుతవి యీ సందర్భంలో ఎక్స్‌టెన్షన్ లెక్చర్లు ఏర్పాటుచేయబడినవి గోపాల్ రావు ఎంబోటే 14వ తేదీసాయంత్రము 5-45 నిముషములకు 21,22 తేదీలలో డాక్టర్ శ్రీమతి రహీముద్దీన్ కమల్ ప్రసంగాల చేస్తారు

ఇల్లిఫ్ పర్యటన

ఇల్లిఫ్ ఈ నెల 17 నుండి 21 వరకు ఢిల్లీలో పర్యటించి ఆ తర్వాత కరాచీ వెళ్ళి అక్కడ 23 నుండి 25 వరకు ఉంటారు ఆ తర్వాత ఆతను కాబూల్ వెళ్ళి అక్కడ 26 నుండి 28 వరకు ఉంటారు ఆ తర్వాత ఆతను లండన్ వెళ్ళి

ఆంధ్రప్రదేశ్

వెనుకబడిన తరగతుల సంఘం

నియామకాలకు రచనకై ఉపసంఘం ఏర్పాటు

సికింద్రాబాద్, జూన్ 13

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం అడ్‌హాక్ కమిటీ సమావేశం శ్రీ రమణయ్య అధ్యక్షతన జరిగి యీ దిగువ వారితో ఒక ఉప సంఘాన్ని ఏర్పరచినది. శ్రీయుతులు గౌతులచ్చన్న ఎం-ఎల్-ఏ, కొండా లక్ష్మణ్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, భగవంతరావు ఎం.ఎల్-ఏ, వి-వి రమణయ్య, కె వి కేశవులు, ఎన్-ఆర్-వెంకటేశం, కె-యస్ నారాయణ ఎం-ఎల్-ఏ, ఎన్- వీరాచారి, వి- శ్రీరాములు, అన్నం విశ్వనాథరావు అడ్వొకేటు (కన్వీనర్)

సంఘపు ముసాయిదా నియమావళిని నిర్ధారించి అడ్‌హాక్ కమిటీకి అందజేయవలసిందిగా ఈ ఉపసంఘం కోరబడినదైనది.

ఈ సంఘ కార్యాలయం కాకినాడలోగా కరీంనగర్‌లోని అన్నం రత్నయ్య తోటలో ఉంచుటకు నిర్ణయించబడినది. సంఘ కన్వీనర్‌గాను ఆఫీస్ ఇన్‌ఛార్జిగాను అన్నం విశ్వనాథరావుగారు పనిచేయగలరు.

పాట్నాలో ప్లేగు వ్యాధి

ఇన్‌ఫ్లూయెంజా వల్ల ముగ్గురి మరణాలు

పాట్నా, జూన్ 13

ఇన్‌ఫ్లుయెంజావలన నిన్న మరో ముగ్గురు మరణించారు. ఇంతవరకు పాట్నాలో ఈ వ్యాధివల్ల ఏడుగురు అసువుల కోల్పోయారు. గతరాత్రి వరకు ఈ వ్యాధి సోకినవారి సంఖ్య 29 వేలని చెప్పబడుతున్నది

విదేశ వైద్య చికిత్స

విదేశీ ద్రవ్యమారక పరిస్థితివల్ల పరిమితమైన ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జూన్ 13

వైద్య చికిత్సకుగాను విదేశాలు వెళ్ళడానికి సర్టిఫికెట్లను, ఇంతవరకూ ఆరోగ్యాధికారులు చాలా స్వేచ్ఛగాఇస్తూ వచ్చినట్లు ప్రభుత్వానికి తెలిసింది ఉబ్బసం,కడుపుపోట్లు పేగువ్యాధి, నీరసం మొదలగు వ్యాధులకు విదేశ చికిత్స సిఫారసు చేయబడుతూ వచ్చింది

దీనివల్ల మన విదేశ మారక నిల్వలకి దెబ్బ తగులుతోంది ఇకముందు మన దేశంలో చికిత్సా సౌకర్యాలు లేనివ్యాధుల విషయంలోనూ ఇక్కడ కుదరని వ్యాధులకి సంబంధించినంతమటుకే విదేశీవైద్య చికిత్స కోసం పెట్టుకున్న దరఖాస్తుల్ని రిజర్వ్ బ్యాంక్ పరిశీలిస్తుందని అధికారికంగా ప్రకటించబడింది

మునిసిపల్ కార్పొరేషన్

యొక్క ఆఫ్ఫీసు ఎస్టాబ్లిష్‌మెంట్ ఉద్యోగుల సాధారణ సమావేశం 14వ తేదీ ఉదయం 10 గంటలకు యూనియన్ ఆఫీసులో జరుగుతుంది

రిస్టువాచ్

రు. 6/- మాత్రమే.

15 జూయల్స్‌తో రేటు గ్యారంటీ కలిగి గొలుసుతో సహా రు. 6/- లు స్విస్‌మేడ్ రిస్టువాచ్.

పోస్టేజి రు 1-40 అధికము అంగీకరించబడియెడల డబ్బు వాపసు ఇవ్వబడును. ఈ స్కీము లోకమంతా ఇదివరకెన్నడూ వ్యాపారాభివృద్ధికి ప్రవేశపెట్టబడినది.

Indo Commercial Agencies (GPH) Faridabad(PB)

మీకు కావలసిన వజ్ర సాయ హార్టికల్చరల్ పరికరములు కూరలు పండ్లు పూవుల విత్తనములకు.

సంప్రతించండి.-

నవల్ ఖ అండ్ సన్స్ 1380, భవానిపేట్, పూనా-2

హేవళంబి సం॥ జ్యేష్ఠ బహు విదియ
సా 4-47 పూషా రా 10-14
ఉ వ 6 52 మొ 8 34 వరకు
1957 జూన్ 14 శుక్రవారము
శాలివాహనశకం శేది (24 3 1879)

పదండి ముందుకు!

ఈ సమయములో సాహసించి సర్వోదయం తప్ప మిగిలిన వ్యవహారాన్ని పూర్తిగా యెవడు పరిత్యజించగలడో వాడే బలమును, పుష్టిని పొందగలడు అయితే దానికి ఆ వ్యక్తియొక్క అంతరంగములో దృఢమైన నమ్మిక వుండవలెను. నేనుమాత్రం ఒకటి నిశ్చయము జేసుకున్నాను నాకు నేడు అతిసమీపంగా వుండే మిత్రుడు నన్ను విడిచివెళ్ళినా నేను జంకను. ధర్మరాజు శునకంతో స్వర్గారోహణ చేసినట్లుగానే నేను-యెవరు దొరికితే వారితో నే ముందుకు వెళ్ళిపోతాను. షేక్స్పియరన్నట్లు మానవుల పరిస్థితులలో ఒక్కొక్కసారి పురోగమించదగిన సమయం వస్తుంది. దానిని గుర్తించుట వివేకిలక్షణం.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 జూన్ 14

శుక్రవారము

ప్రభుత్వపు పొదుపరితనము

భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పొదుపరితనమునుగూర్చి రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసిన జాబులోని వివరాలు కొన్ని పత్రికలలో ప్రకటితమైనవి. ఈనాడు మన దేశ అభివృద్ధి ప్రణాళికల అమలుకొరకు చాల డబ్బు కావలసియున్నది. ఈ అభివృద్ధి ప్రణాళికల నిమిత్తము అవసరమైన యంత్రసామగ్రి మొదలైనవి విదేశాలనుండి తెప్పించుకొనుటకొరకు విదేశ నాణెములుకూడ కావలసియున్నవి అందుచేత ప్రభుత్వము యొక్క డబ్బు విలాససామగ్రి మొదలైనవాని కొరకు దుబారావ్యయము చేయుటకు వీలులేదు రెండునూర్ల సంవత్సరాల విదేశ పరిపాలనలో మన ప్రకృతిసంపదను ప్రజల అభ్యుదయమునకు ఉపయోగించుకొను ప్రణాళికల ఆచరణనుగూర్చి యే విధమైన శ్రద్ధ తీసికొనబడలేదు. అందుచేత యిప్పుడు మనము విశేష వ్యయ ప్రయాసలకు ఓర్చి కొన్ని అసౌకర్యాలను, యిబ్బందులను తాత్కాలికముగా కొన్ని సంవత్సరాలు యెదుర్కొనవలసి వచ్చినప్పటికిని వెనుకంజవేయక దేశాభ్యుదయ ప్రణాళికలను విజయవంతముగా కొనసాగించవలసి యున్నది. ఈ దృక్పథముతో దేశముయొక్క తక్షణ అవసరాలను గుర్తించి, ప్రభుత్వములో పొదుపరితనమును పెంపొందించవలసి యున్నది

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తమ ఉత్తరములో కొన్ని స్పష్టమైన అంశములను నిర్దేశించియున్నారు. విదేశాలనుండి తెప్పించుకొను వస్తువులలో మనము అత్యవసరమైన వానికి మాత్రమే ప్రాధాన్యత యీయవలసి యున్నది. వినోద, విలాస సామగ్రికొరకు విదేశ నాణెములను వృథాచేయుట సరికాదని శ్రీ నెహ్రూ సూచించియున్నారు. ఈ సూచనను తప్పక అమలు చేయుట అత్యవసరమైయున్నది గడచిన కొన్ని సంవత్సరాలలో మన విదేశ నాణెముల విలువలు చాలవరకు తరగిపోయినవి కావున మనము యీ విషయమై చాల జాగ్రత్త వహించవలసియున్నది. విదేశాలకు టెలిగ్రాంలు మొదలైనవి పంపించు చిన్న చిన్న విషయాలలోకూడ మనము దుబారాఖర్చును నివారించుటకు కృషి చేయవలసియున్నది.

అడంబరాలకొరకు, అర్థాటాలకొరకు అనవసర వ్యయము చేయుట సరికాదని యీ సందర్భమున ప్రధానమంత్రి రాష్ట్రమంత్రులను హెచ్చరించియున్నారు వివిధ రాష్ట్రాల మంత్రులు యీ హెచ్చరికను గమనించగలరని ఆశించుచున్నాము మోటారుకార్ల వినియోగము, తెల్లకాగితాల వినియోగము మొదలైన చిన్న చిన్న విషయాలలోకూడ యీ పొదుపరితనమును పాటించవలసినదని ప్రధాన మంత్రి ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటనను పాటించి, రాష్ట్ర ప్రభుత్వాలు అనవసరమైన ఖర్చును తగ్గించి పొదుపరితనమును పాటించుట దేశాభ్యుదయమునకు అత్యవసరమై యున్నది. దేశ స్వాతంత్ర్యముకొరకు త్యాగాలు గావించిన భారత నాయకులు దేశాభివృద్ధి ప్రణాళికల అమలుకొరకు గూడ తగినరీతిగా త్యాగాలు చేయగలరని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఈ సందర్భమున విదేశరాయబార కార్యాలయాలలో గూడ కొంత పొదుపరితనము అమలుచేయవలసినదని ప్రధానమంత్రి సూచించియున్నారు. విదేశరాయబార కార్యాలయాల సమస్య కొంత ప్రత్యేకమైనది. బహుశా అక్కడ కొన్ని ఖర్చులు అనివార్యము కావచ్చును. ఏమైనప్పటికిని యీ కార్యాలయాల ఖర్చులు పూర్తిగా పరిశీలింపబడి, అవసరమైనంతవరకు పొదుపరితనము అవలంబింపబడగలదని ఆశించుచున్నాము. మన దేశములో కొందరికి యేమాత్రము ఆరోగ్యము కలిగినను చికిత్సకొరకు విదేశాలకు వెళ్ళవలెనను మనస్తత్వము కలదు. ఇందువలనగూడ విదేశ నాణెముల నిలువలు తగ్గిపోవుచున్నవి. అందుచేత మన దేశములో తగిన వైద్యసౌకర్యాలు ఉన్నప్పుడు, విదేశాలకు వెళ్ళుట విదేశ నాణెములను వృథా చేయుట కాగలదు ప్రభుత్వము అనివార్యమైన పరిస్థితులలో మాత్రమే విదేశాలలో చికిత్సకు వెళ్ళువారికి ప్రయాణమునకు అనుమతి నీయవలెను. రాజభవనాలలో (గవర్నర్ల నివాసము) ఖర్చు తగ్గించు సమస్యకూడ ముఖ్యమైనది. మొత్తముమీద అన్నిరంగాలలో పొదుపరితనము సక్రమ పద్ధతిలో ప్రవేశపెట్టినచో మన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కావలసిన డబ్బులో కొంత లభించి, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి కొంత అభివృద్ధి కాగలదని ఆశింపవచ్చును.

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టి కన్వెన్షన్

ఈ నెల 24, 25 లలో

హైద్రాబాద్, జూన్ 13

కృష్ణా జిల్లా మైలవరం తాలూకాలోని కొండూరులో ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టుపార్టి కన్వెన్షన్ ఈనెల 24, 25 తేదీలలో జరుగుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ చైర్‌మెన్ విజయరామరాజు ఈ కన్వెన్షన్‌కు అధ్యక్షత వహిస్తారు

ఆలిండియా రేడియో

హైద్రాబాద్ బిస్మిల్లాఖాన్ పార్టీ నాదస్వర కచ్చేరీని 16వ తేదీ రాత్రి 7-10 నిముషాలకు 18 వ తేదీ రాత్రి 7-50 నిముషాలకు ప్రసారం చేస్తుంది.

జులై 3 నుండి రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

నాలుగు రోజులు బడ్జెటుపై సాధారణ చర్చకు కేటాయింపు

హైద్రాబాదు, జూన్ 13

గతనెల 8 వ తేదీన సరవధికంగా వాయిదాపడిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ జులై 3 వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి సమావేశమవగలదు.

ఆర్థిక మంత్రి బి. గోపాలరెడ్డి జులై 3 వ తేదీన నాలుగు గంటలకు బడ్జెటును ప్రతిపాదిస్తారు. నాలుగు రోజులు అనగా 5,6 8 10 తేదీలు బడ్జెటుపై సాధారణ చర్చ జరుగుతుంది 7,9 తేదీలు సెలవు దినాలు జులై 8 మధ్యాహ్నం 3 గంటలవరకు బడ్జెటుపై తీర్మానాలు ప్రతిపాదించుటకు గడువు కలదు జులై 11నుండి 29 వరకు వివిధ డిమాండ్లపై ఓటింగ్ జరుగుతుంది పెనాల్టిమేట్ శనివారమగు 20 వ తేదీన సూడా అసెంబ్లీ సమావేశమవుతుంది. 1957 58 బడ్జెటుకు సంబంధించిన అప్రోప్రియేషన్ బిల్లు జులై 29 న జరుగుతుంది జులై 30 న దానిపై చర్చజరిగి ఓటింగ్ తీసుకొనబడుతుంది

గుజరాత్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రతిష్ఠ

తిరిగి నెలకొల్పుటకై 15, 16 తేదీలలో చర్చలు

అహ్మదాబాద్ జూన్ 13

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ నెల 15, 16 తేదీలలో అహ్మదాబాద్‌కు పదిమైళ్ళ దూరములోగల వాస్త్రిపూర్‌లో జరిపే సమావేశాలకు కాంగ్రెస్ అధ్యక్షులు యు ఎన్. ధేబర్ హాజరు కాగలరు

ఈ సమావేశములందు ఇతర అంశాలతో పాటు గుజరాత్ సౌరాష్ట్ర కచ్‌లలో కాంగ్రెస్‌సంస్థాపున రుజ్జీవనానికి తీసుకొనవలసిన చర్యల నూర్చి ఏర్పరచబడిన విచారణ కమిటీ నివేదిక చర్చింపబడగలదు-

కాంగ్రెస్ కార్యక్రమాలకు రైతుల సహకారాన్ని పొందుటపై శ్రీఢేబర్ ముని సంత్ బాల్‌జీ సహకారాన్ని అర్థింపగలరని చెప్పబడుచున్నది.

దక్షిణ సతారా జిల్లా బోర్డు

ఎన్నికలో కాంగ్రెస్‌కు వర్కింగ్ మెజారిటీ

మిరాజ్, జూన్ 13

దక్షిణ సతారాలోని జిల్లా స్థానిక బోర్డు ఎన్నికలో కాంగ్రెస్‌కు వర్కింగ్ మెజారిటీ వచ్చినది.

జిల్లా బోర్డు యొక్క 42 స్థానాలలో కాంగ్రెస్ 23 ని గెలచినది. సంయుక్తమహారాష్ట్రనమితికి మిగతా స్థానాలు వచ్చినవి. బోర్డు యొక్క ప్రస్తుత అధ్యక్షుడు రాజారామ్ పాపూ పాటిల్ నమితి అభ్యర్థిని ఓడించి గెల్చాడు ఇది ఈ ఎన్నికలలో ఒక విశేషం రాష్ట్ర శాసనసభకు పోటీ చేయగా శ్రీ పాటిల్ ఓటమి చెంది ఉండెను.

అభివృద్ధిపథంలో పురోగమిస్తున్న దేశం

సైనిక విద్యార్థి దళాలు నిర్వహించగల పాత్ర గూర్చి వివరణ

చెన్నపట్టణం, జూన్ 3

మద్రాసు జాతీయ సైనికవిద్యార్థి దళానికి చెందిన సీనియర్ విద్యార్థినీ విభాగం వారు కొడైకెనాల్‌లో యేర్పాటుచేసుకున్న ద్వితీయ సాంఘిక సేవా శిబిరం ఇటీవల ముగిసింది.

ఈ సాంఘిక సేవాశిబిర సమాప్తి ఉత్సవానికి మద్రాసుప్రభుత్వ స్థానిక స్వపరిపాలనామంత్రిణి శ్రీమతి లోర్డ్ మౌంట్‌బాటన్ అధ్యక్షతవహించారు. మహిళలున్నయంసహాయంపై ఆధారపడేట్లుచేయడంలో జాతీయవిద్యార్థి సైనికదళాలువహిస్తున్న ప్రముఖపాత్రను మంత్రిణి తమ ప్రసంగంలో వివరించారు అభివృద్ధిపథంలో పురోగమిస్తున్న భారతావని భావి పౌరులుగా వారునిర్వహించదగు బాధ్యతలను గురించి సైనికవిద్యార్థిదళాలు ప్రముఖంగా బోధిస్తున్నాయని ఆమె తమ ప్రసంగంలో పేర్కొన్నారు

గతనెల 21 వ తేదీన యీ కొడైకెనాల్ శిబిరానికై రోమ్‌డిసాజా పారితోషికోత్సవం జరిపారు. చెన్నపట్టణంలోని ఎథిరాజ్, ప్రెసిడెన్సీ కళాశాలల విద్యార్థినులూ, క్వీన్ మేరీస్, ఎన్-సి ఇ టి. కళాశాల విద్యార్థినులూ ఈ శిబిరంలో పాల్గొన్నారు పారిశుద్ధ్యసంరక్షణనుగురించి తమ ఆరోగ్యాన్ని పిల్లలఆరోగ్యాన్ని కాపాడుకోదగువద్ధతులగూర్చి విద్యార్థినులు పనస గ్రామాలలోను మహిళలకు బోధించారు అనాథ శరణాలయం కూడా వీరు సందర్శించారు ఆరువందలమంది వ్యక్తులకు వీరు వైద్యం చేశారు. దీనికితోడు వారు ప్రతిరోజూ సైనికశిక్షణకు హాజరయేవారు.

1954 అక్టోబరులో ప్రారంభించబడిన ఈ సీనియర్ సైనికవిద్యార్థినీ విభాగం నానాటికీవృద్ధిచెందుతోంది ఇంతకు పూర్వం తిరుచునాపల్లిలోను ఆర్కోణంలోనూ వార్షిక శిక్షణ శిబిరాలు నిర్వహింపబడినాయి.

కేంద్రంపై నాకు పలుకుబడిలేదు

పూనాలో మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి దేశ్‌ముఖ్ వివరణ

పూనా, జూన్ 13

కేంద్ర ప్రభుత్వంపై తనకు విశిష్టమైన పలుకుబడిలేదని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ పేర్కొన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ సెమినల్ బుక్ ట్రస్టు రైర్‌మెన్‌గా తాను నిర్వహిస్తున్న విధులు చట్టరీత్యా పరిమితమైనవని వాని అవధులకు మించి తాను పోలేనని అన్నారు వీరు-

110 సంకల్పలాలనుండి నిర్వహింపబడుచున్న పూనా నగర పౌరసన్మందిరము తమకు నేటి ఉదయం ఇచ్చిన సన్మాన సందర్భంలో ప్రసంగిస్తూ ప్రతి సంస్థకు దాని అవసరాలబట్టి తాము సహాయపడలేమనీ తమ అశక్తను తెలియబరచారు- "నా కార్యకలాపాలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌కు సంబంధించినవి. అవి విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైనవి మీ సంస్థకు నేను ఏమీసహాయం చేయలేను-" అని అన్నారు వీరు-

ఏమైనా సహాయ మిప్పించుటకు అటు కేంద్ర ప్రభుత్వంలోగాని, ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై గాని తమకు ఎట్టి పలుకుబడిలేదు అని వివరించారు-

కేరళ గవర్నర్ గౌరవార్థం విందు

సికింద్రాబాదు, జూన్ 13

కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారి గౌరవార్థం నిన్న సాయంత్రం జె. బి ముత్యాలరావు ఎం. ఎల్. ఎ. పాయింట్ మేరీస్ రోడ్‌లోగల తమ ఇంట విందు ఇచ్చారు. దీనికి హాజరయిన అతిథులను ముత్యాలరావు రామకృష్ణారావుగారికి పరిచయం చేశారు విందుకు స్వామీ రామానంద తీర్థ ఎం పి. కె విరంగారెడ్డి హోం మంత్రి, డి. సంజీవయ్య, కార్మిక మంత్రి, జె వి. నరసింగరావు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి, వి బి. రాజు ప్లానింగ్ డెవలప్‌మెంట్ మంత్రి ముకుందదాస్ మలానీ సికింద్రాబాద్ మేయర్, బి. వి. గురుమూర్తి ఎం. ఎల్. ఎ కె ఎస్. నారాయణ ఎం. ఎల్ ఎ డి జి బిందూ మాజీ హోంమంత్రి, గోపాలరావు ఎక్బోటే, ఎం.ఎల్.ఏ శ్రీనివాసరావు ఎఖలేకర్ పూర్వ డెప్యూటీ మంత్రి, ఎస్ ఆర్ వెంకటేశం మాజీ మేయర్, ఎ. కె. కనబియార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, శివకుమార్‌లాల్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఎస్ విజయరంగం నగర పోలీస్ కమీషనర్ ఎస్. గురుస్వామి హైద్రాబాదు జిల్లా కలక్టర్ పాల్గొన్నారు.

ఎండ దెబ్బకు మృతి

అహ్మదాబాద్, జూన్ 13

నిన్న ఎండదెబ్బవల్ల ముగ్గురు ఇక్కడికి 40 మైళ్ళ దూరంలోగల వాడ్‌లో మరణించారు.

కేన్సర్ వ్యాధి నిర్మూలన

రంగులవిద్య తోడ్పాటు

న్యూయార్క్, జూన్ 13

కేన్సర్, తదితర మారణవ్యాధులతో శాస్త్రజ్ఞులు సాగిస్తున్న సమరంలో వారికి రంగు టెలివిజన్ తోడ్పడనున్నది-

వైద్యంలో రంగు టెలివిజన్ పాత్రను గురించి, టెలివిజన్ కనిపెట్టిన ఘనతను పొందిన, రష్యా జన్మదైన, డాక్టర్ లాడిమిర్ వారికిన్ సోమవారంనాడు ఇక్కడ చెల్లడించారు ఈ ఎలెక్ట్రానిక్స్ నిపుణుడు 1919 లో రష్యానుంది అమెరికాకు వలస వచ్చినవారు

ఈ ప్రసిద్ధ శాస్త్ర వేత్త ఇక్కడ రాకి ఫెల్లర్ సంస్థలో గావించిన ప్రసంగంలో టెలివిజన్ మైక్రోస్కోప్,అన్న కొత్త పరికరాన్ని కనుగొన్నట్లు తెలియజేశారు- ఈ పరికరం అల్ట్రా వైలెట్ కాంతిలో కణాల చిత్రాలను గ్రహించి రంగు టెలివిజన్ తెరమీద ప్రతిబింబింపచేస్తుంది

ఈ కొత్త పరికరం ద్వారా జీవశాస్త్ర వేత్తలు, రసాయనిక శాస్త్రవేత్తలు కణాల నిర్మాణంలోని రేణువులను, వాటి రసాయనులను అవ్వటి కన్నుదుట కలిగిన వ్యాధులను పోలిన కణాన్ని అక్కడికక్కడ పరిశీలించే అవకాశం లభిస్తుంది. మామూలు మైక్రోస్కోపు (సూక్ష్మదర్శిని) విధానంలో లాగా కణాలకు కృత్రిమంగా రంగు వేయడంగాని, కొత్త ఎలెక్ట్రానిక్ మైక్రోస్కోపులో చేసినట్లు కణాలను చంపవలసిన పనిగాని ఇందులో ఉండదు

తాను ఈ అల్ట్రా వైలెట్ వర్ణప్రసారక టెలివిజన్ గురించి గత రెండు సంవత్సరాలుగా తరిదరు శాస్త్రజ్ఞులతో (ఫ్రెడ్ మాక్, కార్ల్ జెర్కిలీ) కలిసి కృషిచేస్తున్నామని డాక్టర్ వారికిన్ చెప్పారు. ఈ కొత్త సాధనాన్ని ఉపయోగించడానికి అట్టే దీర్ఘకాల శిక్షణతో పని లేదని ఆయన అన్నారు.

డాక్టర్ వారికిన్ ప్రస్తుతం రాకి ఫెల్లర్ సంస్థ కాలూకా మెడికల్ ఎలెక్ట్రానిక్ విభాగం డైరెక్టర్‌గానూ, రేడియో కార్పొరేషన్ ఆఫ్ అమెరికా సంస్థ గౌరవ ఉపాధ్యక్షుడుగానూ ఉన్నారు. ఈ కార్పొరేషనులో ఆయన అనేక సంవత్సరాలపాటు పరిశోధక కాలూకు ఉపాధ్యక్షుడుగా పనిచేశారు తాను ఆర్. సి ఎ- రేడియో కార్పొరేషన్ ఆఫ్ అమెరికా) సంస్థలో పని చేస్తుండగానే ఈ రంగు టెలివిజన్ మైక్రోస్కోపు పని ప్రారంభించనని ఆయన అన్నారు-

తేదికొరకు నిరీక్షించండి

ప్రతి కుటుంబమునకు మంచి నీతిని బోధించు ఒక సామాన్య కుటుంబగాథ

సాధనా వారి

సంకల్పం

(తెలుగు)

తా॥ యన్. టి రామారావు, రేలంగి, కుసుమ, గిరిజ

దర్శకత్వం రంగనాథ్ దాస్.

ప్యారడైజ్ ??? సికింద్రాబాదు హైద్రాబాదు

ఇంకా లక్ష్మి - వరంగల్,

సుందర్ - ఖమ్మంమెట్.

రమేశ్ - నిజామాబాదు

Cima రాజశ్రీ రిలీజ్

కృష్ణసంయుక్త వారము

పొన్నలూరి బ్రదర్స్ వారి

భాగ్యరేఖ

తారాగణం జమున, యన్ టి రామారావు, జానకి, రేలంగి, రమణారెడ్డి సూర్యకాంతం.

జగత్ టాకీస్ సైదాబాద్

నేడే సాయంత్రం 7 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

మద్రాస్ పిక్చర్స్ వారి

"పాయల్"



తారలు — పద్మిని, సునీల్‌దత్, డేవిడ్, బేబీనాజ్, రాగిణి, బిపిన్‌గుప్త, అచలసహదేవ్.

డైరెక్టర్ జోసఫ్‌తలత్ సంగీతం హేమంత్‌కుమార్

ప్యారడైజ్ సికింద్రాబాదు.

ఎయిర్ కండిషన్ థియేటర్,

Trupix హన్సా పిక్చర్స్ వారి విడుదల

నేడు నిత్యావ్యాపారాలు

గుర్జా బుచ్చయ్యగారి వెజిటేరియన్ కమీషన్ ఏజంట్

టెలిఫోన్ నెం. 4041

(కల్దారు రోడ్లు)

హైదరాబాద్, 13-6-56

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	51-0 0	56-0 0
సింబర్లు కొ॥	57-0 0	60-0 0
సాంబర్లు కొ॥	67 0 0	69 0 0
నూకలు	38 0-0	42 0-0
వరంగల్ సాం॥కొ॥	70 0 0	72 0 0
కందులు పెద్దవి		46-11 0
కందులు చిన్నవి	43 0 0	44 8-0
మినుములు		67 0 0
పెసగలు		43 0-0
శెనగలు	36 0-0	43-0-0
తెల్లజొన్నలు	44 0-0	52-0-0
పచ్చజొన్నలు	41 0 0	42-8 0
మిరపకాయలు	120 0 0	165 0-0
పసుపు	48-0-0	41-0-0
పెసర్లు	47-13-0	48-0-0
ఉల్లిగడ్డ కొత్తది	18-0 0	22 8-0
చింతపండు కొత్తది	34-0 0	43 0 0
తెల్లనువ్వులు	100 0 0	120 0 0
బోధన్ శక్కర (నం॥ 13)	104 0 0	
పెద్దకందిపప్పు		62 0-0
చిన్నకందిపప్పు	56 0 0	60 0-0
శనగపప్పు	51 0 0	53 0 0
పెసరపప్పు	63 0 0	68 0 0
మినుపప్పు	91 0 0	92-0 0
లంకపిండి	51 0 0	52 0 0
పులుపులు		
అముదాలు		

12 శేర్ల మణుము

అల్లం	2 0 0	2 8 0
యెల్లిగడ్డ	5 0 0	6 8-0
పల్కు నూనె		17 0 0
ఆలుగడ్డ	4 0-0	4-8-0

40 శేర్ల మణుము

నెయ్యి	120 0 0	135 0 0

ఈ ప్రకారం యీరోజు అయిన ధరలు గ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుటలో పను

రేడియో

హైద్రాబాద్

జూన్ 15, శనివారం

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్(రి), కార్యక్రమ వివరణ 7-00 కె-వా, 7 15 ఎం ఎస్- సుబ్బలక్ష్మి, 7 45 కన్నడ-వా, 8 00 ఆం-వా 8-15 హిం-వా 8-30 మీర్జాఅతుల్లాబేగ్ ఘజలే, 8 45 సుగమసంగీతం (ఎ రి), 9 00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 ఫిల్మ్‌గానా (రి), 12-50 కు-వా, 1 00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 ఫిల్మ్‌గీతాలు (రి), 1-50 కె వా, 2-00 ప్రసార సమాప్తి

4 00 బాలానందం కారండోయ్ బడిపాడావిడి రూపకం మొదటి బ్యాచి బడి (రి) కె వ్వు కోం డి చూద్దాం ప్రశ్నావళి, మీ పకపకలు, కెకకెకలు, 4-30 ప్రసార సమాప్తి.

సా॥ 5 30 గీతావళి, 5 45 కర్ణాటకసంగీతకచేరి, 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 బి ఎస్- రాజా రెడ్డి వీణ, 6 30 గ్రామసీమ పనివిలో వచ్చే సామాన్యవ్యాధులు ప్రసంగం, గీతావళి, 7-00 కె-వా, 7-15 గ్రామసీమ వాద్య సంగీతం (రి), గీతావళి, 7-30 నిమ్నజాతి పురోగమనము (ప్రసంగము) (విజయవాడ నుండి రిలే), 7-45 మొహిసీన్ అమీల్ భజన్, 8-00 మన వ్యవసాయ వ్యాపారం ప్రణాళిక (ఆంగ్లప్రసంగం), 8-15 సంస్కృత నాటకములలో సాంఘిక జీవన చిత్రణము ముద్రారాక్షసములో ప్రసంగము, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విశాఖ సంగీతం (రి), 8-45 ప్రసంగము (ఉర్దూ), 9 00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 ప్రసారసమాప్తి

విజయవాడ

377.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6 30 ఈ భోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (ఎ రి), 7 00 కె-వా, 7-15 బొమ్మరిల్లు కారండీ కారండీ తపాలసంచి సూర్యోదయంకాలేదు రూపకం, బాల బృందంగోష్ఠి కలసిపాడు దామా చీలుక పలుకులు సెలవు, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి ప్రశ్నోత్తరాలు, వీణావాద్యము మాకకూడా చేతనవును: ఇంటికెత్తనం ప్రసంగము ఎమ్. నీకమ్ము మంగళం, 1 30 వాద్య సంగీతం (రి), 1 40 హిం-వా, 1-50 కె-వా, 2 00 ప్రసార సమాప్తి

సా॥ 5-30 కె రంగస్వామి, 6-00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము వి శే షా లేమిటి? కావ్యపఠనము, జానపద నాయకులు మంచాల గోపన్న ప్రసంగము కీర్తన బి. రాధాకృష్ణ, మన పశువుల ఆరోగ్యము. దొమ్మరోగము ప్రసంగము జి సాగరం, 7 00 కె-వా, 7 5 గ్రామస్థుల కార్యక్రమము జానపద గేయాలతోహర్చిన నాటిక, 7 30 నిమ్నజాతిపురోగమనము ప్రసంగము ఆర్. మంజేశ్వర శర్మ 7-45 ఫిల్మ్‌గీతాలు (రి) 8-00 కె రంగస్వామి, 8 30 రేడియోన్యూస్ రీల్, 8-40 గీత మంజరి (రి), 9-00 ఆం-వా, 9 15 భవప్రియ రాగ ప్రస్తారము వయోలిన్, ఎ బి ఆర్ వాద్య బృందమునకు, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే), 11 00 ప్రసార సమాప్తి.

వేతనాల నిరణయ

భద్రాచలం, జూన్ 12

భద్రాచలం విద్యుచ్ఛక్తి అవరేషన్ సబార్డినేట్ సర్వీసుఉద్యోగులు మే నెల వేతనాల నిలుపుదల నిరాకరించారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల హెచ్చించిన రు 6 కరువు భత్యం తమకు ఇవ్వకపోవడమే వీరి జీతాల నిరాకరణకు కారణం.

హైదరాబాదు రామ సంఘ హాస్టల్ జూలై మొదటి తేదీన తెరవబడుతుంది. ఇందు ప్రవేశ మునకై జూన్ 20 లోగా దరఖాస్తుల పెట్టుకోవాలి.

మార్వాడీ హిందీ విద్యాలయంలో తెలుగు, మరాటీ భాషల బోధనకు ఏర్పాట్లు చేయబడినవి. ఇవి జూన్ 24 నుండి తెరవబడగలదు

బొగ్గుగనుల స్వాధీనం బిల్లు

రాష్ట్రపతి ఆమోదం

కొత్తఢిల్లీ, జూన్ 13

బొగ్గుగనుల స్వాధీనం, అభివృద్ధి బిల్లు, 1957 కు॥ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ తన ఆమోదాన్ని తెలిపారు

పార్లమెంటు ఉభయ సభలూ గత సమావేశంలో యీ బిల్లును ఆమోదించాయి

బొగ్గు లభించగల ప్రాంతాలలో వాటి యజమానులు శ్రద్ధగా పని ప్రారంభించకుండా ఉన్న పక్షంలో ఆయా ప్రాంతాలను స్వాధీనం చేసుకుని వాటిని అభివృద్ధి చేసే అధికారం యీ బిల్లువల్ల కేంద్ర ప్రభుత్వానికి సంక్రమిస్తుంది.

పబ్లిక్ ఎకౌంట్ల సంఘం

న్యూఢిల్లీ, జూన్ 13

పబ్లిక్ ఎకౌంట్లసంఘం 1957-58 సంవత్సరానికి అధ్యక్షుడుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ టి ఎన్ సింగ్ నియమింపబడినారని అధికారరీత్యా వ్రకటింపబడింది.

బేగంపేట్‌లోని అఖిల భారత ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీర్ అసోసియేషన్ ఇండియా (రిజిస్టర్డ్)

యూనియన్ చట్టంక్రింద రిజిస్టరు చేయబడినది. అధ్యక్షులుగా పి జె లాల్‌వాణి జాయింట్ సెక్రటరీలుగా పి వి ముత్తుస్వామి, హెచ్. ఎస్ రావు గారలు వ్యవహరిస్తున్నారు

సంతోష పడదగిన 10 వ వారము

ఎ. వి. యమ్. వారి

మిస్ మేరీ

తా॥ మీనాకుమారి, శేఖర్, జమున.

ప్రభాత్- హైద్రాబాద్

మరియు 2 వ వారము:

మోహని - తిరంబాక్.

నిజామాబాద్, కరీంనగర్.

కర్నాటక ఫిల్మ్స్ లిమిటెడ్.

Trupix

బహుకార్యసాధక

హిందుస్థాన్ ట్రావెలర్

* ఆరుగురు వయోవృద్ధులు తమ లగ్గేజితో సుఖముగా ప్రయాణం చేసు వచ్చు
* ముందు సీటు మడత వేసినప్పుడు, ఇది ఒక లైట్‌వాన్ శక్తిగల ఉంగరు మరియు ముందు భాగమున ముగ్గురు కూర్చొనగలరు

లక్షణమే దొరుకును. ప్రదర్శన ప్రదేశము

డిపయన్స్ ఆటో మొబైల్స్

సికింద్రాబాదు, ఫోన్ 6233

రు. 2000/- బహుమతి



అక్షర రూపాయలు ఇచ్చుపెట్టి కొనూరి మానవుల పొందలేనిదాన్ని మా తరిపిమిందగ ఉపయోగించిన తక్షణ పొందగలరు. మీరు కోరుకొనుచున్నట్టి ధృవతారవలె మీ జీవితపథంలో ఉండును మరియు వ్యాపారము, దిక్కులు, వివాహము మున్నగు ఇతర అభివృద్ధి కార్యక్రమములు కొంటనే ఫలించును.

తనుకు రు. 1/15/- అటంకాంజలి పని చేయవలసిన్న ప్రత్యేక తనుకు రు. 3/15/-.

మీ చిరునామా ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

MAHAMUNI JOTISH ASHRAM
(G P H) Faridabad (P.B.)

14 వ మహత్తర వారము

గురుదత్ వారి 'ప్యాసా'

తా॥ వహీదా, గురుదత్, జానీవాకర్, రెహమాన్.

దర్శకత్వం 'గురుదత్. సంగీతం యస్. డి బర్మన్.

ఒకే పర్యాయము

జమ్‌ఖుడ్ హైద్రాబాదు. అజంతా సికింద్రాబాదు.

మరియు లక్ష్మి, నాందేడ్.

(Trupix) హాయ్ పిక్చర్స్ వితరణ

నేటి రాత్రి 12 వ మహత్తర వారము నేటి రాత్రి

ఇప్పటివరకు మీ జీవితములో కనివిని ఎరుగని గొప్ప కథగల చిత్రము.

అంజలి పిక్చర్స్

"సువర్ణసుందరి" [తెలుగు]

(తా॥) అంజలి, నాగేశ్వర్రావు, రామకృష్ణ, రేలంగి, గిరిజ, సూర్యకళ గుమ్మడి

కమల్ హైద్రాబాద్. రాజేశ్వ ద్రాబాద్.

రాజేశ్వరి వరంగల్. ప్రభాత్ నిజామాబాదు. హాయ్ రాయ్ దుర్గ్. ప్రభాత్ ఖమ్మం.

Trupix

జీవిత భీమాలో ఒక నూతన శకారంభం

జీవిత భీమా యొక్క లాభాలు, ఉపయోగాలు ప్రతివారికీ అందుబాటులో ఉండేలా చేయడానికి, జనతా పోలసీ అద్వితీయమైనది. ఈ పోలసీ 250 రూపాయల నుండి రూ. 1,000 ల వరకు మీకు నమకూర్చుతుంది.

* మీ ముసలి తనంలో,
* మీ పిల్లల చదువుకు,
* దురదృష్టవశాత్తు మీ కుటుంబం మిమ్ములను కోల్పోయినచో, వారికి.

ప్రస్తుతానికి, జనతా పోలసీ మద్రాసు హైద్రాబాద్ మొదలయిన నగరాల పారిశ్రామిక ప్రాంతాలలోనూ, తూర్పు గోదావరి జిల్లా గ్రామీణ ప్రాంతాలలోనూ, ప్రవేశ పెట్టుతున్నారు.

ఈ రోజే, జనతా పాలసీ ఏవిధంగా మీకు ఉపయోగించి, లాభం కలుగ జేస్తుందో, వివరాలతో వున్న సాహిత్యంకొరకు వ్రాయండి.

జనతా పోలసీ యొక్క సౌకర్యాలు

* ప్రీమియము కొద్ది. సులభంగా వుండే వాయిదాలలో చెల్లించవచ్చు.
* ఒక తరిపిడబడిన కార్పొరేషన్ ఏజంటు ద్వారా, మీ ప్రీమియమ్‌ము వసూలు చేయడం మొదలైన ఉచితమైన సేవ లభిస్తుంది
* ౫౫ సంవత్సరాల లోపు వుంటే వైద్య పరీక్ష అవసరం లేదు. ౫౫ సంవత్సరాల పైన వుంటే వైద్య పరీక్ష ఉచితంగానే చేయబడుతుంది.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ అఫ్ ఇండియా

కేరళ గవర్నరు డా॥ వి. రామకృష్ణరావుగారి సోదరుడు శ్రీ వి. వెంకటేశ్వరరావుగారి కుమార్తె చి॥ సౌ॥ సుగుణకు అడ్వొకేట్ ఎం. రామచంద్రరావుగారి కుమారుడు శ్రీ ఎం. రామమోహన్‌కు 19 వ తేదీన హీరాజీభాగ్‌లో వివాహం జరిగింది —ఫొటో 'హనగ్రాఫ్'

చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి

ఆంధ్ర ప్రదేశ్‌కు రు. 8 లక్షల సహాయం

న్యూఢిల్లీ, జూన్ 13

చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహారు, ఒరిస్సా రాష్ట్రాలకు భారత ప్రభుత్వం గ్రాంటులుగానూ, అప్పులుగాను 18 లక్షల రూపాయలకు సైబడిన సొమ్మును మంజూరుచేసింది

ఈలక్షు పారిశ్రామికాభివృద్ధి పథకాలక్రింద ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, ఏలూరు, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప పట్టణాలలో వడ్రంగంలో శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడతాయి విజయవాడలో పోతపోసేవారి శిక్షణ కేంద్రం నెలకొల్పబడుతుంది గూడూరులో ఎనామిల్ పాత్రల తయారీలో శక్తిదు నిచ్చే ఒక కేంద్రం ఏర్పాటుచేయబడుతుంది

ఈపథకాల క్రింద రాజమహేంద్రవరంలో ప్లాస్టర్ సరుకుల ఉత్పత్తి కేంద్రమూ, కాకినాడలో కాటినారుకు చుట్టల ఉత్పత్తి కేంద్రము, గూడూరులో శాస్త్రపరిశోధనలకు పనికివచ్చేగాజు పరికరాల తయారీ కేంద్రమూ, ధవళేశ్వరంలో నిర్మాణ పరిశ్రమలో ఉపయోగించే ఇనువ సామానులతయారీ కేంద్రమూ కూడా స్థాపించబడతాయి.

ఈపథకాలన్నింటినీ నిర్వహించేందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొత్తం 8 లక్షల రూపాయలు మంజూరుచేసింది

కుటీర పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం అస్సాం రాష్ట్రానికి 3 లక్షల రూపాయలూ, ఒరిస్సా రాష్ట్రానికిఒక లక్ష ఇరవై వేల రూపాయలూ, బీహారు రాష్ట్రానికి 85,700 రూపాయలూ ఇవ్వబడింది

బిర్లా వ్యతిరేకదినం

హైదరాబాద్, జూన్ 13

ఐ ఎన్ టి యు సి కి అనుబంధంగాకల గోలకొండ సిగరేట్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ మొన్న బిర్లా వ్యతిరేక దినాన్ని జరుపుకొన్నది అందు సిర్‌పూర్ పేపర్ మిల్సు సిర్సిల్కు ఫ్యాక్టరీ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కొరకై జరుపుతున్న ఆందోళనకు సానుభూతి వ్యక్తం చేయబడింది బిర్లా సంస్థలు ఎలా నడుపబడుచున్నవి బహిరంగ విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరనైనది .మరొక తీర్మానంలో 50 కన్నా ఎక్కువ శాతము షేర్లుగల పరిశ్రమల ప్రభుత్వం జాతీయం చేయాలని కోరనైనది.

స్కాటిష్ నూనెశుద్ధి కర్మాగారం విస్తరణ

లండన్, జూన్ 13

బ్రిటిష్ పెట్రోలియమ్ కంపెనికి స్కాట్లాండులో ఫర్టులఫ్‌ఫార్సు' వీద ఉన్న గ్రాంజ్‌మౌత్ నూనెశుద్ధి కర్మాగారం యొక్క నూనెశుద్ధి శక్తిని సంవత్సరానికి 22,00,000 టన్నుల నుంచి 31,00,000 టన్నులకు పెంచటానికై 4 మిలియన్ పౌండ్ల ధనం ఖర్చు అయ్యే విస్తరణ పథకాన్నొకదానిని ప్రారంభించారు ఈ పథకం కింద ఇప్పుడున్న అపరిశుద్ధనూనె వడపోత కర్మాగారం స్థానే అంతకంటే పెద్దది నెలకొల్పబడుతుంది ఇప్పుడున్న వాటికి తోడుగా మరికొన్ని నూనె శుద్ధి యంత్రాలు, అదనపు టాంకులు నెలకొల్పబడుతాయి ఈ విస్తరణ పథకం 1959లో పూర్తి అవుతుందని భావిస్తున్నారు

హిందీ ప్రచార సభయొక్క

ఆగస్టులో జరిగే వివిధ పరీక్షలకుదరఖాస్తుల దాఖల్‌చేసే తుధిలేదీ జులై 10, ఆతర్వాత జులై 20 వరకు లేట్ ఫీజుతో దరఖాస్తులుస్వీకరింపబడుతవి

ప్రకటన

పరిగి టా-కా వాటాదార్లకు తెలియచేయునదేమనగా టా-కా పరిగి 1956-1957 సంవత్సరపు వార్షికోత్సవము టా-కా కార్యాలయములో శ్రీ కృష్ణారావు బి. ఏ బి. ఎల్. రెవిన్యూ సీల్దారుగారి అధ్యక్షతన 31-7-57 తేది బుధవారము జరుగును తాము రను తీర్మానములు చర్చితపూర్వకముగా 15-7-57 తేది వరకు టా-కా కార్యాలయమునకు పంపగలరు మరియు సభలో పాల్గొనగలరని ప్రార్థన.

ఎజండా:-

(1) 1956-1957 సంవత్సర రిపోర్టు
(2) 1957-1958 సంవత్సర బజట్
(3) కార్యదర్శి ఎన్నిక
(4) ఇతరములు అధ్యక్షుని అనుమతిన

ఇట్లు
వేంకటాచారి
కార్యదర్శి.

ఆంధ్రకేసరి స్మారక చిహ్నంగా పాఠశాల

సికింద్రాబాద్ చింతలబావివద్ద నిర్మాణం

సికింద్రాబాద్, జూన్ 13

పి అండ్ క్యూ వార్డు యొక్క చింతలబావి ప్రాంతంలో ఈ వార్డు పూర్వ మునిసిపల్ కౌన్సిలరగు శ్రీ ఈశ్వరీబాయి కృషివల్ల ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి తోట్టిస్మారక చిహ్నంగా ఒక పాఠశాల ఏర్పరచబడినది

చింతలబావివద్ద గత సోమవారం ఈ పాఠశాల స్థాపన సందర్భంలో ఏర్పరచబడిన సమావేశానికి ఈ ప్రాంతంవారు మాత్రమే కాక తదితరులు గూడా వచ్చారు దీనికి స్కూళ్ళ డిప్యూటీ ఇనస్పెక్టర్ నారాయణస్వామి అధ్యక్షత వహించారు

శ్రీమతి ఈశ్వరీబాయి తొలుత తమ ప్రసంగంలో ఈ ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని ఇక్కడి పిల్లల అవసరాల తీర్చుటకై ఒక ప్రాథమిక పాఠశాల స్థాపన అవసరమని అందుకు తాము ప్రయత్నిస్తున్నటుల తెల్పినది ఇందుకై మల్కాజిగిరి యొక్క మధుసూదనరెడ్డి కొంత భూమిని ఇచ్చారని [illegible] ప్రాథమిక పాఠశాల భవనాన్ని [illegible] 15 నెలలు [illegible] పెట్టినట్లు, ఇంకా దీనిని అభివృద్ధి పరచవలసి ఉన్నది ఆంధ్రకేసరి పాఠశాల అని పేరు పెట్టబడగలదని తెలిపారు

ఒంటనగరాల వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

హైద్రాబాద్, జూన్ 13

16 వ తేదీ ఆదివారం పగలు 8 గంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లోని అసెంబ్లీ కాంటినల్లో ఒంటనగరాల వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం హైద్రాబాద్ నగరంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల మహాసభను జరుపుటకు ఆహ్వానసంఘం ఏర్పరచుటకై ప్రాథమిక ఏర్పాట్లు చేయుటకుగాను జరుపబడుచున్నది ఇందు అందరు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొనవచ్చును

జూదగృహంపై దాడి

పోలీసులచే ఎనమండుగురి అరెస్టు

హైదరాబాద్, జూన్ 13

పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ డైరెక్షన్‌లో ఖైరతాబాదు పోలీసు వాంపల్లిలోని ఒక జూదగృహంపై దాడిచేసి ఎనమండుగురిని అరెస్టుచేసినది ఈజూదగృహాలపై దాడిచేస్తుండగా కొన్నింట దొరగ సారాయి గూడా పోలీసులు పట్టుకున్నారు

స్థానిక స్వపరిపాలన అఖిలభారత సంస్థ

హైదరాబాద్, జూన్ 13

నిజాం కళాశాల సాలార్‌జంగి హాలులో 20 వ తేదీన స్థానిక స్వపరిపాలన అఖిలభారత సంస్థ హైద్రాబాదు కేంద్రం వార్షికదినోత్సవాన్ని జరుపుకొంటుంది స్థానిక స్వపరిపాలనా మంత్రి కె బ్రహ్మానందరెడ్డి ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు ఎల్ ఎస్ జి డిప్లొమాల బహూకరిస్తారు

విషమ శీతజ్వరము

సికింద్రాబాదు, జూన్ 13

ఈవ్యాధి నివారణకుగానుమండుల హనుమంతరావుగారు ఈదిగువ చిట్కా వైద్యాన్ని ప్రతిపాదిస్తున్నారు

8 తులముల పిప్పళ్ళ చూర్ణము, 5 తులముల శొంఠి చూర్ణము, 2 తులంల రేచికచెట్టు బెరడు చూర్ణం యీమూడింటినీ కలిపి పూటకు అర తులము చొప్పున అల్లంరసం తేనెతో పుచ్చుకొనవలయును దినమునకు మూడు పర్యాయములు వాడవలయును శీతజ్వరము మూడురోజులలో తగ్గిపోగలదు పథ్యము'పాలు, రొట్టె

భారత ప్రభుత్వ పునరావాస మంత్రాంగ స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ ఆర్ ఎల్ అగర్వాల్ ఐ సి ఎస్ హైద్రాబాదుకు 23 వ తేదీన వస్తున్నారు ఢిల్లీనుండి. శ్రీ అగర్వాల్ ఇక్కడ 26 వ తేదీవరకు ఉండగలరు

ప్రపంచ ఆరోగ్యసంస్థ

యు. ఎస్ లో1958 లో సమావేశం

జనీవా, జూన్ 13

ప్రపంచ ఆరోగ్యసంస్థ అసెంబ్లీ 11వ సమావేశాన్ని 1958 లో అమెరికాలో జరుపవలసిందిగా వచ్చిన ఆహ్వానాన్ని అంగీకరిస్తూ ఆ సంస్థ కార్యనిర్వాహక వర్గం తీర్మానించింది

రెండురోజుల సమావేశాన్ని ముగించే సందర్భంలో ఈ కార్యనిర్వాహక వర్గం అమెరికా ఆహ్వానాన్ని ఆమోదించే విషయమై ఆ దేశముతో సంప్రతింపులను నిర్వాహక వర్గం అధ్యక్షుని సలహాలతో పూర్తి చేయవలసిందిగా ఆరోగ్య సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం జి కాండాను కోరింది సమావేశం జరిగే స్థల, కాలాలను తరువాత నిర్ణయిస్తారు

ప్రపంచ ఆరోగ్య సంస్థకు తూర్పు మధ్య ధరా ప్రాంతంలో కొత్త డైరెక్టర్ డాక్టర్ ఎ. హెతాబా (ఇరాన్) కార్యవర్గ సమక్షంలో అధికార ప్రమాణం స్వీకరించారు ఆయన వచ్చే సెప్టెంబరులో పదవిలో చేరుతారు ఈ పదవినుంచి విరమిస్తున్న డాక్టర్ ఎ టి శేషా (ఈ జిప్టు) స్థానాన్ని ఈయన ఆక్రమిస్తున్నారు

ఇందోర్‌లో శీత జ్వరం

ఇందోర్, జూన్ 13

ఇందోర్ జిల్లాకు ఇన్ఫ్లుయెంజా వ్యాధి వ్యాపించినది ఇంతవరకు) మందికి ఈ వ్యాధి సోకినది అయితే ఎవరూ దీనివల్ల మృతి చెందలేదు ఇందోర్ మునిసిపల్ అధికారులు వ్యాధి నిరోధానికిగాను తగు చర్యలు తీసుకొంటున్నారు.

4 వ మహత్తర వారం

చాలా అద్భుత చిత్రములను నిర్మించిన

భరణి వారి నూతన చలన చిత్రం.

వరుడు కావాలి

(తెలుగు)

తా॥ భానుమతి, జగ్గయ్య, అమర్‌నాథ్, రమణారెడ్డి, రాగిణి, టి ఆర్ రామచంద్ర, ప్రమీళ.

సాగర్ హైద్రాబాదు. | ప్యారమౌంటు సికింద్రాబాదు. | మార్కండేయ వరంగల్,

నేడు 2 ఆటలు 7-0 మరియు 10-0 గంటలు.

Cima. నవయుగ రిలీజ్

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్, సికింద్రాబాద్

1957 సం॥ లో సినీమా రంగమున విడుదలచేస్తున్న అద్భుత చిత్రములు.

నేడే గొప్ప విడుదల

శ్రీ ధనశాయ్ ఫిలిమ్స్ వారి

బతేబాబే

(తెలుగు)

-తారాగణం.-

* జానకి,
* గిరిజ,
* జగ్గయ్య,
* రేలంగి,
* గుమ్మడి,
* సి యస్. ఆర్,
* కుచలకుమారి,
* చదలవాడ.

సంగీతము దక్షిణామూర్తి. | దర్శకత్వం రజనీకాంత్.

రాయల్ హైద్రాబాదు. | చిత్ర సికింద్రాబాదు. | రహత్ హైద్రాబాదు. | చౌదరి వరంగల్.

రోజు 2 ఆటలు 7-0 మరియు 10-0 గం॥

Cima. నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

జులై రిలీజ్

మినర్వా పిక్చర్స్ వారి

"సారంగధర"

తా॥ భానుమతి, రాజసులోచన, శాంతకుమారి, యన్. టి రామారావు, యన్ వి రంగారావు, రేలంగి, గుమ్మడి ముక్కామల

ప్రభా ప్రొడక్షన్స్ వారి

"ఆడ పెత్తనం."

తా॥ అంజలి, వాగేశ్వరరావు, కన్నాంబ, రాజసులోచన, రేలంగి, సూర్యకళ.

దర్శకత్వం ఎ సుబ్బారావు

సంగీతం రాజేశ్వరరావు

స్వాతంత్ర్య దినమున రిలీజ్

నయాసంసార్ ఇంటర్ నేషనల్

"పరదేశి"

(హిందీ అండ్ ఇంగ్లీష్)

సినీమాస్కోప్ అండ్ వైడ్‌స్క్రీన్

ఇండో సోవియట్ కో ప్రొడక్షన్

తా॥ నర్గిస్, పద్మిని, బాలరాజ్ సహాని, రాజ్, పృథ్వీరాజ్,

దర్శకత్వం అబ్బాస్ అండ్ ప్రొడ్యూసర్.

సంగీతం అనిల్ బిశ్వాస్.

పి వి వి. యస్. యమ్. ప్రొడక్షన్స్ వారి

"భట్టివిక్రమార్క"

తా॥ అంజలి, యన్ టి రామారావు, యన్ వి రంగారావు

దర్శకత్వం వి. యన్ రెడ్డి

భారతి ప్రొడక్షన్స్ వారి

"బభ్రువాహన"

తా॥ అంజలి, యన్ టి రామారావు

త్వరలో విడుదల

జలరుహ ప్రొడక్షన్స్ వారి

"రాజనందిని"

తా॥ అంజలి, యన్ టి రామారావు, రేలంగి, ఆర్ నాగేశ్వరరావు, వరలక్ష్మి, గిరిజ, కృష్ణకుమారి

దర్శకత్వం వేదాంతం రాఘవయ్య

జయశ్రీ ఫిలిమ్స్ వారి

ప్రొడక్షన్ నెం. 1.

నిగార్ పిక్చర్స్ వారి

"ఇంతెఖామ్"

[హిందీ]

యు ఎస్ ఎస్ ఆర్,

పుస్తక ప్రదర్శనం

18 జూన్ నుండి 2 జులై 1957 వరకు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్

హైదరాబాద్ నగర.

సమయం ఉదయం 4 నుండి 9 గంటల వరకు

ప్రవేశము ఉచితము.

శుక్రవారం 21-6-57 నుండి విడుదల.

[illegible]

"షేరూ"

డైరెక్షన్ [illegible]

సంగీతం [illegible]

లిబర్టి హైద్రాబాదు | రాయల్ హైద్రాబాదు

శ్రీరామా పిక్చర్స్ విడుదల.

Trupix

Edited Printed & Published by N Narottam Reddy M A For the Golkonda Patrika Ltd at the Golkonda Press Hyderabad